
# నేటి కూతురు

ఎమ్. హేమలత



హడావిడిగా లోపలికి వచ్చిన శేఖర్ "అమ్మా, సుజాత ఎన్ని గంటల 'బస్సుకెళ్ళింది?" అంటూ తల్లి విమలమ్మను ప్రశ్నించాడు.

"అదేంట్రా! నీకు ఫోన్ చేసిందటగా! వాళ్ళమ్మ దగ్గరి నుండి ఫోన్ రాగానే బయలుదేరింది - పన్నెండు గంటల బస్సుకి. ఈ పాటికి గుంటూరు చేరే ఉంటుంది. పాపం వాళ్ళ నాన్నగార్కి హార్ట్ అటాక్ వచ్చి హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారట!"

"నేను, బాస్ చేంబర్లో మీటింగులో ఉన్నానమ్మా. తనీరోజు సెలవులో వుంది కదా! తనకు తెలియదు. నేను నా గదికి వచ్చేసరికి టేబిల్ మీద మెసేజ్ ఉంది. మొబైల్ ఫోన్ చేసుండొచ్చుగా.."

"కాఫీ తేనా శేఖర్!" అన్న అమ్మ మాటలకు, "కాస్త ఆగు" అన్నట్లు సైగ చేసి, ఫోన్ దగ్గరికి వెళ్ళి

రిసీవర్ అందుకోబోయాడు. అంతలోకే అర్జంటుగా పిలుస్తున్నట్లు ఫోన్ రింగ్ రింగ్ మోగడం మొదలెట్టింది. వెంటనే రిసీవర్ అందుకున్న శేఖర్, ఫోన్లో సుజాత కంఠం విని, "హల్లో సుజా! మామయ్యకెలా ఉంది!?" అన్నాడు ఆదుర్దాగా.

"ఇంకెక్కడి నాన్నగారండీ! నేనొచ్చేసరికే అంతా అయిపోయింది. ఆఖరి చూపు కూడా నాకు దక్కలేదు. హాస్పిటల్ నుండే ఫోన్ చేస్తున్నాను. మీరు వెంటనే బయల్దేరి రండి" ఏడుస్తూనే ఫోన్ పెట్టేసింది సుజాత.

అలా రిసీవర్ పట్టుకొని తెల్లబోయి నిలబడ్డ శేఖర్‌ని చూసి విషయం అర్థం చేసుకున్న విమలమ్మ, కొడుకు దగ్గరికొచ్చి భుజం మీద చేయి వేసింది.

"అమ్మా! నేను అర్జంటుగా గుంటూరు వెళ్ళాలి. మామయ్య పోయారట పిల్లలకి పరీక్షల టైము. వాళ్ళని తీసికెళ్ళడం కుదరదు. శంకరరావుకు ఫోన్ చేసి సుజాత లీవు సంగతి, నా లీవు సంగతి చెప్పు. వెళుతూ వెళుతూ బ్యాంక్ కెళ్ళి వెళ్ళతాను." బ్రీఫ్ కేసులో బట్టలు సర్దుకునేందుకు తన గదిలోకి నడిచాడు శేఖర్.

శేఖర్ కార్లో గుంటూరులోని అత్తగారి ఇల్లు చేరుకునే సరికి రాత్రి 11 గంటలయింది. లోనికి వస్తున్న భర్తను చూడగానే సుజాత మళ్ళీ ఓమారు బావురుమంది.

"ఊర్కో సుజా! అత్తయ్యగార్కి ధైర్యం చెప్పాలి కానీ, నువ్వే ఇలా బెంబేలు పడితే ఎలా?" అంటూ భార్యను తీసికొని హాలు లోపలికి వెళ్ళాడు శేఖర్. ఇంకా నిద్రపోతున్నట్లే ఉన్న మామగారి విగత శరీరం దగ్గర ఒక్క క్షణం నిలబడి, శోకమే మూర్తీభవించినట్లు కూచుని ఉన్న సుగుణమ్మ దగ్గరికి నడిచాడు శేఖర్.

"బాబూ శేఖర్! సుజాతను చూడాలని ఉంది. పిల్లలు కళ్ళల్లో మెదలుతున్నారు. హైదరాబాద్ వెళ్దాం సుగుణా!" అన్నారయ్యా మీ మామగారు. "అలాగే... అక్కడ పిల్లలకి పరీక్షలవగానే వెళ్దాం. అందరినీ చూసినట్లు ఉంటుంది. పిల్లలిద్దర్నీ సెలవులకు మనతోపాటు గుంటూరు

## నో నంబరింగ్

"దయచేసి నన్ను నంబర్ వన్ అనొద్దు. ఈ నంబర్ల మీద నాకు వ్యామోహం లేదు. వుండదు. నేను పదికాలాలు ఇండస్ట్రీలో వుండాలనుకుంటున్నదాన్ని. నా నంబరేంటో ప్రేక్షకులకు తెలుసు. పరిశ్రమకు తెలుసు. అలా ముద్ర వేయడం దేనికి? దీని వలన అనవసరంగా కాంట్రావర్సీల్లో చిక్కుకుంటున్నాము" అంటోంది తెలివిగా కరీనా.

(గడుసుపిల్ల. దీన్నే అంటారు ఎక్స్ట్రాలివి!)



తీసుకువద్దాం" అని నేనే అడ్డుపుల్ల వేశాను. ఆఖర్కి కూతుర్నీ... పిల్లల్నీ చూసుకోకుండానే దాటిపోయారు" అంటూ ఘొల్లుమంది సుగుణమ్మ.

"బాధపడకండి అత్తయ్యా! మన చేతుల్లో ఏముంది చెప్పండి. మంచాన పడ్డ మనిషి కాదు కదా. శుభ్రంగా తిరుగుతున్న మామయ్యకి ఇంతలోకి ఇలా ముంచుకొస్తుందని మీరు మాత్రం కలగన్నారా!" సుగుణమ్మని, సుజాతని సముదాయిస్తూ— చాలాసేపు అక్కడే కూచుండిపోయాడు శేఖర్.

మాధవరావుకి కొడుకయినా, అల్లుడయినా తనే కాబట్టి, తలకొరివి పెట్టడం తన బాధ్యతగా భావించి అంత్యక్రియలను నిర్వహించాడు శేఖర్. తప్పనిసరై గుంటూరులో దినకార్యాలకు పదిరోజులు ఉండిపోయిన శేఖర్, ఆ మరునాడు హైదరాబాదుకు ప్రయాణమయ్యాడు.

"పిల్లలు జాగ్రత్తండీ! అల్లరి చేయక బాగా చదువుకోమనండి. అత్తయ్యని ఆటపట్టిస్తారు - మీరు కాస్త చూస్తూ ఉండండి. ఇక్కడి పరిస్థితులు కాస్త మెరుగవగానే నేను వచ్చేస్తాను. వీలయినంత తొందరగా" గేటు వరకు భర్త వెంట నడుస్తూ అంది సుజాత.

"అలాగే... అలాగే... అవన్నీ నాకు వదిలిపెట్టు. అత్తయ్యకి కాస్త ధైర్యం చిక్కాక నువ్వురా..." కారులో ఎక్కి కూచుంటూ అన్నాడు శేఖర్.

మరలివస్తున్న శేఖర్ మనస్సునిండా ఎడతెరిపిలేని ఆలోచనలు- తనలాగే సుజాత కూడ వాళ్ళ తల్లిదండ్రులకు ఒక్కగానొక్క సంతానం... మామగారు తరచూ బంధుమిత్రులతో అనడం గుర్తొచ్చింది శేఖర్‌కి.

"అల్లుడూ, కూతురు నాకు రెండు కళ్ళు. ఇద్దరూ ఎందులోనూ తీసిపోని జంట. శేఖర్‌కి సరిసమానంగా నా కూతురు కూడా ఎంటెక్ చేసింది. చదువుల్లోనే కాదు ఉద్యోగాల్లో కూడా ఇద్దరూ సమవుజ్జీలే. దే ఆర్ మేడ్ ఫర్ ఈచ్ అదర్ కపుల్. కొడుకు లేకుంటే నాకేమయ్యా! నాకు సుజాత పదిమంది కొడుకుల పెట్టు!"

పాపం సుజాత! తన తండ్రి ఆఖరి చూపుకు కూడా నోచుకోలేదు - నిట్టూర్చాడు శేఖర్.

హైదరాబాద్ తిరిగివచ్చిన శేఖర్ తన ఆఫీసు రొటీన్‌లో పడిపోయారు. రోజూ సుజాత దగ్గరి నుండి ఫోన్ వస్తూనే ఉంది.

"అమ్మ ఇప్పుడిప్పుడే మనుషుల్లో పడ్తోంది. ఇంకొద్ది రోజులుండి ఇక్కడి వ్యవహారాలు చక్కబెట్టుకొని వస్తానంటూ-"

ఇంకో పదిహేను రోజులు సెలవు పొడిగించమంటూ సుజాత ఫోన్‌లో చెప్పగా కొంత సందిగ్ధంలో పడ్డాడు శేఖర్. పిల్లల్ని ఎన్నడూ వదిలిపెట్టని సుజాత ఇన్ని రోజులు ఇలా ఉండి పోతాననడం శేఖర్‌కి కొంత ఆశ్చర్యం, అసంతృప్తి కల్గించాయి.

పన్నెండేళ్ళ సృజన, ఎనిమిదేళ్ళ సుధీర్ అమ్మ ఎప్పుడొస్తుందని అడిగేవారు. 'పాపం' అమ్మమ్మ అక్కడ ఒక్కరే ఉన్నారు కదా' అందుకని అమ్మ ఉండిపోయింది. కొద్దిరోజుల్లో వస్తుందిలే!" అని వాళ్ళ నాన్నమ్మ చెప్పడంతో మళ్ళీ చదువుల గొడవల్లో పడిపోయేవారు.

ముందురోజు ఫోన్లో సుజాత తాను సుగుణమ్మను తీసుకొని హైదరాబాద్ వస్తున్నట్లు చెప్పడంతో, ఆ ఉదయం స్టేషన్‌కు వెళ్ళాడు శేఖర్.

ఇంటికే వచ్చిన వియ్యపురాలిని సాదరంగా ఆహ్వానించి పరామర్శించింది విమలమ్మ. సుజాతని



## అంతా "వయసు" మహిమ

మహిమ జీవితంలో కొత్తగా ప్రవేశించిన వ్యక్తి లియాండర్ పేస్. అయితే ఆ లియాండర్‌కి 'పేస్' లేకుండా పోయింది.

లియాండర్ మహిమాని పూర్తిగా నమ్మేశాడు. మహిమ మాత్రం అంత తొందరగా నమ్మదు. ఎపుడూ బంతి తన కోర్టులోనే వుండాలని కోరుకుంటుంది. 'మహిమ' టాలెంట్‌తో బాలీవుడ్‌లో చక్రం తిప్పుతుంది.

(అంతా వయసు మహిమ!)

"వాస్తవాలంటే మీ ఉద్దేశంలో ఏంటి? కన్న కొడుకు కాబట్టే - కాదు కాదు మగవాడిగా కాబట్టే - మీ తల్లిని మీరు ఎంత స్వతంత్రంగా, ఎంతో అధికారయుతంగా, హుందాగా మీ ఇంటికి తీసుకొచ్చారు. అదే నా కన్న తల్లిని నా ఇంటికి తీసుకురావడానికి బాగా ఆలోచించుకోవాలి.... వాస్తవాలు అర్థం చేసుకోవాలి. మీ అనుమతి అనుజ్ఞ తీసుకోవాలి." సుజాత ఆవేశంగా మాట్లాడడం శేఖర్‌కి మరింత కోపం తెప్పించింది.

"సుజా! నువ్వెలాగయినా అర్థం చేసుకో - కానీ నువ్వు తీసుకున్న ఈ నిర్ణయాన్ని నేను ఎంత మాత్రం సమర్థించను." ముఖం గంటు పెట్టుకుని పక్కకు తిరిగి పడుకున్నాడు శేఖర్.

సుజాతలో అంతర్మథనం ఆరంభమయింది. శేఖర్ కొడుకుగా తన కర్తవ్యం నిర్వహించి తల్లిని తన దగ్గర ఉంచుకున్నాడు. అదే కూతురుగా తన తల్లిని తన వద్ద ఉంచుకోవాలని తను అనుకోవడంలో తప్పేమిటో, ఎంత ఆలోచించినా సుజాతకు అంతు పట్టడం లేదు.

"ఆఫీసులో బాస్‌గా ఓ మహిళను ఆక్సెప్ట్ చేసి ఆమె తీసుకునే నిర్ణయాలను తూచా తప్పకుండా శిరసావహించే పురుష పుంగవుడు అదే ఇల్లాలు అనేటప్పటికి 'గృహ సామ్రాజ్ఞి,' 'అర్ధాంగి' అంటూ ఒట్టొట్టి పొగడ్తలు గుప్పిస్తూనే, నోరు నొక్కి, భార్యను తన గుప్పిట్లో బంధిస్తున్నాడు. పురుషునితో సమానంగా చదువుకుని సరి సమానంగా అర్జిస్తున్న భార్యలకే ఈ గతి పట్టొంటే ఇక మిగిలిన వారి సంగతేమిటి?" ఎడతెరపి లేని ఆలోచనలతో సుజాత ఆరాత్రి నిద్రకు దూరమయింది.

ఒకవారం - పది రోజులు శేఖర్, సుజాతల మధ్య మౌనపోరాటం నడిచింది. ఆఫీసు పని మీద శేఖర్ నాల్గు రోజులు బెంగుళూరు వెళ్ళడం ఆ పోరాటానికి కొంత సహకరించింది. వియ్యపు రాళ్ళిద్దరూ ఆ సాయంత్రం రామకృష్ణ ఆశ్రమానికి, పిల్లలిద్దరూ ట్యూషన్‌కి వెళ్ళగా, సుజాత ఒక్కతే డ్రాయింగు రూములో కూచుని టీ తాగుతోంది. విసురుగా లోపలికి వచ్చిన శేఖర్ కోపంగా, "ఇదేంటి!" అంటూ ఓ కవర్ని సుజాత ఒళ్ళోకి విసిరాడు. కవర్ లోంచి టైప్డ్ లెటర్ తీసి చదువుతూ శేఖర్ కేసి ఓ మారు చూస్తూ అంది సుజాత.

"మీకు తెల్పనుకున్నాను. నాకు వైజాగ్ ట్రాన్స్‌ఫర్ అయింది. కొత్తగా ప్రారంభమవుతున్న బ్రాంచ్‌కి నన్ను ఇన్‌ఛార్జ్‌గా వేశారు. ఎవర్ని పంపాలని డైరెక్టర్ ఆలోచిస్తుంటే - నా విల్లింగ్‌నెస్ తెలిపాను. ఏం....? అంత ఆశ్చర్యపోతున్నారు....?" నింపాదిగా అంది సుజాత.

"అంటే - నువ్వొక్కత్తెవే అక్కడికి వెళ్తున్నావా!?"

## మళ్ళీ వచ్చాను

మొదట తారీఖు వచ్చింది
మొహానికి చిర్నవ్వు తగిలించి
కాఫీ కప్పుతో ఎదురుగా
శ్రీమతి నిలబడింది
నాన్నా...కాపీలు...పెన్నులు తెచ్చారా
సెకండ్ టెర్మ్‌కు ఫీజు లిస్తారా
అంటూ గోల చేస్తూ వచ్చారు పిల్లలు
మొన్నటి కూరల్లో పురుగులు, పుచ్చులు
పాత ఎక్స్‌ట్రా పాలకు పైసలు
కాఫీ పొడరు, స్నో పొడరు
తెచ్చారనుకొంటాను అంది
అప్పటి వరకు నోరు విప్పని శ్రీమతి
దిక్కు తోచక బిక్క మొఖంతో
క్యాలెండరు వైపు చూశాను
నిన్ననేగా వచ్చాను
మళ్ళీ నెలకొస్తాను
అని వెక్కిరించింది
ఫస్టుతారీఖు

-విక్రాల నరసింహమూర్తి

"వెళ్ళక పోతే ఎలా శేఖర్? ఉద్యోగస్తులం. పై అధికారి ఎక్కడికి వెళ్ళమంటే అక్కడికి వెళ్ళాలి కదా! అందులోనూ నేను కోరి చేయించుకున్న బదిలీ ఇది." స్థిరంగా మాట్లాడుతున్న సుజాత మాటలకు మరింత ఆగ్రహం కల్గింది శేఖర్‌కి.

"ఆహా. అలాగా! మీ మామయ్య అన్నట్లు నిజంగానే నువ్వు చాలా పెద్ద దానివయిపోయావు..నీ జీవితానికి సంబంధించిన నిర్ణయాలు నువ్వే స్వయంగా తీసుకోగల సమర్థురాలివయిపోయావ్ - ఇక మా తోటి నీకేం పని....!?"

"చూడండి! అనవసరమయిన కోపతాపాలు, నిందారోపణలు మన మధ్య అనవసరం. మీ కన్న తల్లి విషయంలో మీ వంతు బాధ్యత మీరు నిర్ణయించారు. మీ నిర్ణయాన్ని నేను ఒప్పుకోవడమే కాదు - గౌరవిస్తాను కూడా. అలాగే నాకు కూడా నా తల్లిపట్ల బాధ్యత ఉంది. తన శేష జీవితం ఆవిడ ఇక నాతోనే గడుపుతుంది." "ఓహో. అందుకే నన్నుమాట ఇప్పుడూ ఈ బదిలీ. అత్తయ్య మనతో ఉండడం నాకిష్టం లేదని నేను నీతో చెప్పలేదే! నేను అలా అని అన్నానే అనుకో - నీ దారి నువ్వు చూసుకుంటావా? నన్నూ, పిల్లల్నీ వదులుకోవడమే దీనికి పరిష్కారమా? నీకిదేమయినా న్యాయంగా ఉందా?" కోపంగా మొదలయిన శేఖర్ కంఠం కొంచెం ఆర్ద్రమయింది.

"శేఖర్! ఎవరూ కావాలని సంసారాన్ని వదులుకోరు. మనమిద్దరం చదువుకున్న వాళ్ళం. పరస్పరం ఒకరి అభిమతాన్ని ఇంకొకరు గౌరవించే విశాల దృక్పథం కలవాళ్ళం. మీరు తెలిసి అన్నారో - ఆవేశంలో అన్నారో - మీ మాటలు, ప్రవర్తన నా వ్యక్తిత్వం మీద బాగా దెబ్బ తీశాయి. తల్లితండ్రులు కొడుకు దగ్గరే ఉండాలన్న భావం మీ మగవారి మనసుల్లో జీర్ణించుకుపోయింది.

"నా దగ్గరకొచ్చి ఉంటావా" అంటే అమ్మ ఎన్నో సందేహాలు వెలిబుచ్చింది. తన కూతురు ఇంట్లో ఉండడం బాగుండదేమో అంది. పురుషాధిక్య సమాజంలో పుట్టి పెరిగిన పంధియుగం మహిళ కదా - ఆవిడ. అమ్మను ఒప్పించి ఇక్కడకు తీసుకురావడమే నాకు బ్రహ్మ ప్రళయమయింది. అయిష్టంగానే వచ్చింది. అన్నీ సెటిల్ చేసుకుని నాతో ఉండడానికి వచ్చిన అమ్మ - ఇప్పుడెక్కడికి వెళ్తుంది? అయినా ఎందుకెళ్ళాలి? అందుకే నేనీ నిర్ణయానికొచ్చాను. మన మధ్య తలెత్తిన ఈ వివాదానికి కూడ ఇదే పరిష్కారమనిపించింది.

నా తల్లితోపాటూ - మీరూ, పిల్లలూ కూడా నాకు ముఖ్యమే. ప్రస్తుతం అమ్మను తీసుకుని వైజాగ్ వెళ్ళడం తప్ప వేరే గత్యంతరం నాకు కన్పించడం లేదు. పిల్లల్ని మధ్యలో డిస్టర్బ్ చేయడం నాకిష్టం లేదు. వారిని చూసుకోవడానికి ఎలాగు అత్తయ్యగారున్నారిక్కడ...."

"సుజా! ఆపుతావా నీ ప్రసంగాన్ని? వాదోపవాదాలు వచ్చి ఆవేశం పెరిగినప్పుడు ఏవేవో అనుకుంటాం. నువ్వా విషయాన్ని ఇంత పెద్దది చేసి భూతద్దంలో చూసి, నాకు చూపించి నన్నే విలన్ని చేసి నిలబెట్టున్నావ్! ఇంకా నయం - అమ్మా, అత్తయ్య ఇంట్లో లేరు. అయిందేదో అయిపోయింది. హక్కులు బాధ్యతలు అన్న అనవసర ప్రసంగాన్ని ఇంతటితో ఆపేద్దాం. నాకు అమ్మ ఎంతో అత్తయ్యా అంతే.

నిజమే! నరనరాల్లో జీర్ణించుకుపోయిన పురుషాధిక్య దృక్కోణంతో ఆలోచించానే కానీ, ఈ తరంలో కొడుక్కి, కూతురికి మధ్య ఉన్న విభజన రేఖ తొలిగిపోయిందన్న సత్యాన్ని గుర్తించ లేకపోయాను. ప్లీజ్ సుజా! తెలిసో తెలియకో నిన్ను బాధ పెట్టాను. నన్ను క్షమించు. డైరెక్టర్‌తో మాట్లాడి ట్రాన్స్‌ఫర్ ఆపుచేద్దాం."

తనని అర్థం చేసుకుని దిగివచ్చిన భర్తతో అంది సుజాత. "శేఖర్! జరిగింది ఒక పీడకలగా భావించి మర్చిపోదాం కానీ వైజాగ్‌కి ట్రాన్స్‌ఫర్ మీద నేను వెళ్ళడాన్ని మాత్రం మీరు అడ్డుకోకండి. అది నా వ్యక్తిత్వానికి, ఆత్మ విశ్వాసానికి సంబంధించిన విషయం. అక్కడ బ్రాంచి తెరిచి, దాన్ని అభివృద్ధి చేసి - ఎంత ఒక ఆర్నెల్లలో తిరిగివస్తాను. అంతవరకు నాకూ మీకూ అప్ అండ్ డౌన్ చేయడం తప్పకపోవచ్చు. ఏమంటారు?"

అప్పుడే గేటు తెరుచుకుని, మనవలతో వస్తున్న వియ్యపురాళ్ళిద్దరూ సంతోషంగా కబుర్లు చెప్పుకుంటున్న శేఖర్ సుజాతలను చూసి నవ్వుకుంటూ లోనికి నడిచారు. ❋